
నమస్తే తెలంగాణ
www.ntnews.com

వాణిజ్య



# బెంగళూరు ధమాల్ హైదరాబాద్ జిగేల్

## నగరంలో ఆఫీస్ స్పేస్‌కు భలే గిరాకీ

**ఇక్కడ 270% వృద్ధి.. అక్కడ 28% డౌన్**

**ఈ జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో 37 లక్షల చదరపు అడుగుల్లో డిమాండ్**

**వెస్టియన్ తాజా నివేదికలో వెల్లడి**

*రియల్ ఎస్టేట్ రంగంలో హైదరాబాద్ క్రేజ్ అలా.. ఇలా పెరగడం లేదు. అటు రెసిడెన్షియల్ మార్కెట్‌లో.. ఇటు ఆఫీస్ స్పేస్ లీజుల్లో దేశంలోని ఇతర ప్రధాన నగరాలతో పోల్చితే దూసుకుపోతున్నది. ఈ జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో బెంగళూరును మించి హైదరాబాద్‌లో కార్యాలయ స్థలాలకు డిమాండ్ కనిపించినట్టు ప్రముఖ రియల్టీ కన్సల్టెంట్ వెస్టియన్ తమ తాజా నివేదికలో స్పష్టం చేసింది.*

న్యూఢిల్లీ, నవంబర్ 20: సుస్థిర ప్రభుత్వం.. సుపరిపాలన.. అభివృద్ధిదాయక నిర్ణయాలు.. అన్ని రంగాలకు ప్రోత్సాహకాలు.. ఇవీ.. తెలంగాణలో చూస్తే కనిపించేవి, వింటే వినిపించేవి. రాష్ట్ర ప్రభుత్వం పనితీరుకు.. అన్ని రంగాల్లో సాధిస్తున్న ప్రగతే నిదర్శనం. రియల్ ఎస్టేట్ దూకుడుకూ ఇదే కారణం. ముఖ్యంగా ఓ ఇంటికైనా.. ఆఫీసుకైనా.. హైదరాబాదే ఇప్పుడు అందరి ఎంపికగా నిలుస్తున్నది. ప్రధానంగా ఇక్కడి ఆఫీస్ మార్కెట్‌కు గొప్ప క్రేజ్ ఉందని రోజుకో దేశ, విదేశీ రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్లు చెప్తూనే ఉన్నారు. తాజాగా ప్రముఖ రియల్టీ కన్సల్టెంట్ వెస్టియన్ సైతం తమ నివేదికలో ఇదే వెల్లడించింది. హైదరాబాద్‌సహా దేశంలోని ఏడు ప్రధాన నగరాల్లో ఆఫీస్ స్పేస్ మార్కెట్ లీజింగ్‌పై సోమవారం ఓ రిపోర్టును విడుదల చేసింది. లీజింగ్ 21 శాతం, కొత్త సప్లై 26 శాతం పెరిగినట్టు తేలింది.



ఈ ఏడాది జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో భారతీయ ఆఫీస్ స్పేస్ మార్కెట్‌లో లీజింగ్ కార్యకలాపాలు, కొత్త సప్లైలు ఆకర్షణీయంగా నమోదయ్యాయి. కరోనా దగ్గర్నుంచి గమనిస్తే గరిష్ఠ స్థాయికి పెరిగాయి. కంపెనీలు వర్క్ ఫ్రమ్ హోం నుంచి వర్క్ ఫ్రమ్ ఆఫీస్ దిశగా వెళ్తుండటం కలిసొస్తున్నది. ముమ్ముందు దేశవ్యాప్తంగా ఆఫీస్ స్పేస్‌కు మరింత డిమాండ్ ఉంటుందనడంలో ఎటువంటి సందేహం లేదు.

**-శ్రీనివాస రావు, వెస్టియన్ సీఈవో**

### బెంగళూరును అధిగమించి..

ఆఫీస్ స్పేస్ మార్కెట్‌లో దేశంలోనే గొప్ప పేరున్న బెంగళూరును హైదరాబాద్ దాటేసింది. ఈ ఏడాది మూడో త్రైమాసికం (జూలై-సెప్టెంబర్)లో బెంగళూరు ఆఫీస్ స్పేస్ లీజులు 36 లక్షల చదరపు అడుగులకే పరిమితమయ్యాయి. నిరుడు జూలై-సెప్టెంబర్ (క్యూ3)లో గ్రాస్ లీజింగ్ 50 లక్షల చదరపు అడుగులుగా ఉండటం గమనార్హం. దీంతో ఈసారి లీజింగ్ 28 శాతం తగ్గుముఖం పట్టిందని వెస్టియన్ సోమవారం తెలియజేసింది. అంతేగాక మార్కెట్‌లోకి కొత్తగా వచ్చిన ఆఫీస్ స్పేస్ సైతం 25 శాతం పడిపోయి 27 లక్షల చదరపు అడుగుల వద్దే ఉన్నది. ఇదే సమయంలో హైదరాబాద్‌లో ఈసారి 37 లక్షల చదరపు అడుగుల్లో ఆఫీస్ స్పేస్ లీజింగ్, 55 లక్షల్లో కొత్త ఆఫీస్ స్పేస్ అందుబాటులోకి రావడం గమనార్హం. నిరుడు క్యూ3తో పోల్చితే లీజులు ఏకంగా 270 శాతం, కొత్త సప్లై 175 శాతం ఎగబాకడం విశేషం.

- హైదరాబాద్, బెంగళూరు, ఢిల్లీ-ఎన్‌సీఆర్, ముంబై, చెన్నై, పుణె, కోల్‌కతా నగరాల్లోని ఆఫీస్ స్పేస్ మార్కెట్ తీరుతెన్నులపై వెస్టియన్ సర్వే.
- హైదరాబాద్‌సహా దేశంలోని ఏడు ప్రధాన నగరాల్లో ఈ ఏడాది జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో 21 శాతం వృద్ధితో 1.59 కోట్ల చదరపు అడుగుల్లో ఆఫీస్ స్పేస్ లీజింగ్.
- ఈ ఏడు నగరాల్లో నిరుడు జూలై-సెప్టెంబర్ త్రైమాసికంతో పోల్చితే 26 శాతం పెరిగి కొత్తగా అందుబాటులోకి వచ్చిన 1.34 కోట్ల చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్.
- ఐటీ, ఐటీ అనుబంధ రంగాల్లోనే ఎక్కువగా ఆఫీస్ స్పేస్‌కు గిరాకీ. మొత్తం మార్కెట్‌లో 25 శాతం వాటా దీనిదే. బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, ఫైనాన్స్ సర్వీసెస్ కంపెనీల వాటా 20 శాతం.
- ఆఫీస్ స్పేస్ లీజుల్లో తయారీ, ఇంజినీరింగ్ రంగాల వాటా 17 శాతం. ఫ్లెక్సిబుల్ స్పేస్ కంపెనీల వాటా 16 శాతంగా ఉన్నది.

**జూలై-సెప్టెంబర్‌లో దేశీయ ఆఫీస్ స్పేస్ మార్కెట్‌లో లీజులు (లక్షల చదరపు అడుగుల్లో)**

| నగరం | 2023 | 2022 | వృద్ధి/క్షీణత |
|---|---|---|---|
| హైదరాబాద్ | 3.7 | 1 | 270% |
| బెంగళూరు | 3.6 | 5 | -28% |
| ఢిల్లీ-ఎన్‌సీఆర్ | 3 | 3.5 | -14% |
| ముంబై | 2.3 | 1.9 | 21% |
| చెన్నై | 2 | 1.1 | 82% |
| పుణె | 1.1 | 0.6 | 83% |
| కోల్‌కతా | 0.2 | 0.01 | - |
| మొత్తం | 15.9 | 13.11 | 21% |

# జీడీపీ వృద్ధి తగ్గుముఖం

**ఎన్నికల సంవత్సరంలో రాజకీయ అనిశ్చితితో రిస్క్ గోల్డ్‌మాన్ సాచ్స్ అంచనా**

న్యూఢిల్లీ, నవంబర్ 20: వచ్చే క్యాలెండర్ సంవత్సరం 2024లో భారత్ వాస్తవ వృద్ధి రేటు 6.3 శాతానికి తగ్గుతుందని ప్రముఖ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ గోల్డ్‌మాన్ సాచ్స్ అంచనా వేసింది. ప్రస్తుత 2023 క్యాలెండర్ సంవత్సరంలో 6.4 శాతం అంచనా వేస్తున్నట్టు తెలిపింది. ఆర్థిక సంవత్సరం విషయానికొస్తే 2023-24లో 6.2 శాతం, 2024-25లో 6.5 శాతం వృద్ధిని అంచనా వేసింది. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా వచ్చే ఏడాది ప్రథమార్ధంలో ప్రభుత్వం చేసే వ్యయాలు వృద్ధికి కీలకమని, అయితే ఎన్నికల నేపథ్యంలో ఏర్పడే రాజకీయ అనిశ్చితి వృద్ధికి ప్రధాన రిస్క్ అని హెచ్చరించింది. ఇప్పటికీ ఎన్నికల సీజన్ నడుస్తున్నదని, ఐదు రాష్ర్టాల్లో అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన తర్వాత 2024 ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో జరిగే లోక్‌సభ ఎన్నికల్ని, ఆయా ఫలితాల్ని ఆర్థిక సంస్కరణలు, పాలసీ కొనసాగింపు కోణంలో ఇన్వెస్టర్లు జాగ్రత్తగా గమనిస్తారని గోల్డ్‌మాన్ సాచ్స్ వివరించింది.



### ఆర్బీఐ అంచనాల్ని మించి ద్రవ్యోల్బణం

రిటైల్ ద్రవ్యోల్బణం రిజర్వ్‌బ్యాంక్ అంచనాల్ని మించుతుందని గోల్డ్‌మాన్ తెలిపింది. 2023-24లో రిటైల్ ద్రవ్యోల్బణం 4.7 శాతానికి తగ్గుతుందని ఆర్బీఐ అంచనా వేస్తుండగా, ఇది 5.1 శాతం మేర ఉంటుందని ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ అంచనా వేసింది. కానీ ఎన్నికల సంవత్సరమైనందున సబ్సిడీలు, ఇతర చర్యల ద్వారా ఆహారోత్పత్తుల ధరలకు ప్రభుత్వం కళ్లెం వేస్తుందని గోల్డ్‌మాన్ సాచ్స్ అంచనా వేసింది. వచ్చే ఏడాది చివర్లో, 2025 తొలినాళ్లలో ఆర్బీఐ వడ్డీ రేట్లను కేవలం 0.50 శాతం బేసిస్ పాయింట్లు తగ్గించవచ్చని, 2024 క్యూ4లో, 2025 క్యూ1లో 0.25 శాతం బేసిస్ పాయింట్ల చొప్పున తగ్గింపు ఉండవచ్చని పేర్కొంది.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | | | 136 of 2015) XIth Metropolitan Magistrate Manoranjan Complex | Dishonor of cheque alleged by complainant. | | |
| 22 | 58-MALAK PET | T. AJEET REDDY | FIR No: 418/2023 P.S. Chaderghat Cr.No:418/2023 Hon'ble VIII Addl.Chief Metropolitan Magistrate at Nampally | U/s.171(H) of IPC The complainant given by MK Rajasekhar, Asst.Training Officer Department of Employment and training Hyderabad and attached to flying squad team of 58 Malakpet Constituency, Hyderabad in view of forth coming elections for TS, Telangana Legislative Assembly, stated that on 06.11.2023 he along with his team attending the duty from 14.00 hrs to 22.00 hrs and he was allotted Malakpet Division. at about 19.45hrs while he along with FST Team, including Videographer moving in the locality of malakpet area got a call from Tirupathi Sub-inspector of police chaderghat and informed that Teegala Ajeeth Reddy, Contesting candidate of Bharat Rashtra Samithi Party distributing the pamphlets without mentioning the number of copies on it. Immediately he along with his team reached that spot and noticed the gathering more than 40 members were attending the Padayatra of Sri.Teegala Ajeeth Reddy, Contesting candidate of BRS Party of Malakpet Constituency. The said person obtained permission for it from 07.00 to 22.00hrs from the concerned Returning Officer. It is to submit that on there observation the above said person is distributing the pamphlets without mentioning the number of copies on it which is comes under violation of Model Code of Conduct Rules. They videographed the same with the assistance of Private Videographer Sameer Mirza. Hence he came to Chaderghat Police Station for lodge the | -Nil-<br>-Nil- | -Nil-<br>-Nil- |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | | | | complaint with a request to take necessary action against Teegala Ajeeth Reddy contesting candidate of BRS Party, Malakpet Constiutency as per law for violating the Model Code Conduct Rules. | | |
| 23 | 59-AMBER-PET | K.VEN KATE-SHAM | FIR No: 251/2023 PS Kacheguda, Hyderabad (Case No. Not yet allotted) | U/s 188, 171-E of IPC and sec 3 r/w 7 of Religious institutions(Prevention of Misue) Act 1988 Alleged that on 12.10.2023 one meeting organized at AKM High School Kachiguda, Hyderbad arranged Food in which have attended the meeting violating the model code of conduct and his name is reported as A3 in the complaint. | -Nil- | -Nil- |
| 24 | 60-KHAIRT ABAD | DANA M NAGEN-DER | -Nil- | -Nil- | CC.No: 120/2020 Hon'ble Special Sessions Judge for Trail of Criminal Cases relating to Elected MP's & MLA's of the State of Telangana Hyderabad orders dated: 07.07.2021 | U/s.323, 506 r/w 34 IPC Allegation of Volunatrily causing Hurt & Criminal Intimidation CRLA No.279/2021 pending on the file of Hon'ble High Court of Telangana, Hyderabad. The Hon'ble High Court in I.A. No.I of 2021 in CRLA No.279 of 2021 suspended the sentence imposed by Trail Court till the disposal of the CRLA No:279 of 2021 videits order dt:28/07/2021. The Appeal is pending for disposal before the Hon'ble High Court. |
| 25 | 64-KARWAN | A.KR-ISHNA | FIR No: CC/300199/2017 PS Narsingi, Ranga Reddy District CC:199/17, Metropolitan Magistrate, Rajenderanagar | U/s.420, 406 IPC Cheating | -Nil- | -Nil- |
| 26 | 65-GOSHA MAHAL | NAND KISHO RE VYAS | FIR No: 540/2015 Police Station Miyapur, Cyberabad District CC No: 3151/2020 Hon'ble VIII Addl.Metropolitan Magistrate Cyberabad at Kukatpally | U/s.447,506r/w 34IPC Allegation of Tress pass & Criminal Intimidation in furtherance with common intention | -Nil- | -Nil- |